# జాతీయ స్పేస్‌డేలో పాల్గొన్న ఎంపి

ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : జాతీయ స్పేస్ డే సందర్భంగా వరంగల్ మామునూరు లోని జవహర్ నవోదయ పాఠశాలలో ఏర్పాటు చేసిన వేడుకలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ... అంతరిక్షం మానవ జాతి భవిష్యత్తుకు నూతన అవకాశాలను అందిస్తుందన్నారు. ఉపగ్రహాలు, రాకెట్లు, అంతరిక్ష పరిశోధనలతో విజ్ఞాన శాస్త్రం ప్రపంచాన్ని కొత్త దిశలో నడిపిస్తోందన్నారు. భారత వ్యోమగామి శుభాన్షు శుక్లాభారత్ తరఫున అంతరిక్షం చేరుకుని అరుదైన రికార్డ్ సాధించారని పేర్కొన్నారు. విద్యార్థుల వారి మనసులో ఉన్న కలల కోసం కష్టపడితేనే అవి నిజమవుతాయని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు



విద్యార్థుల్లో విజ్ఞానపరమైన ఆలోచనలను పెంచి, కొత్త ఆవిష్కరణలతో విద్యార్థులు ముందుకు వెళ్లడానికి దోహదపడతాయని ఎంపీ అన్నారు. ఈ కార్యక్రమంలో నవోదయ ప్రిన్సిపాల్ పూర్ణిమా, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం | 24 ఆగస్టు, 2025 | పేజీలు : 08


# అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకే పాదయాత్ర

ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశంలో మంత్రులు లక్ష్మణ్, సీతక్క





ప్రజాపక్షం/హనుమకొండ : చేసిన అభివృద్ధి ప్రజల్లోకి తీసుకెళ్లేందుకే ప్రజా జనహిత పాదయాత్ర చేపట్టినట్లు మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, సీతక్క చెప్పారు. ఆగస్ట్ 25,26 తేదీలలో టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ చేపట్టిన జనహిత పాదయాత్ర వర్ధన్నపేట నియోజకవర్గంలో చేపట్టిన క్రమంలో శనివారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకుల సమీక్ష సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా పార్టీ వ్యవహారాల ఇంచార్జ్, రాష్ట్రషెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖమంత్రి అడ్లూరి లక్ష్మణ్, రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క మాట్లాడారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య, లక్ష్మణ్ నాయక్, పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, ఎమ్మెల్యేలు కే ఆర్ నాగరాజు, రాజ్ ఠాకూర్, యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ, నమిండ్ల శ్రీనివాస్, ధర్మారావు, పీసీసీ ప్రధాన కార్యదర్శి ఈవీ శ్రీనివాస్, బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీను బాబు, పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిత ప్రకాష్, పైడకుల అశోక్, మేయర్ గుండు సుధారాణి,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. సమావేశ అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రులు మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఆలోచన మేరకు నిర్వహిస్తున్న ఈ పాదయాత్ర ద్వారా ప్రజల్లో కి ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి ఫలాలు అందరికీ వివరించే విధంగా ప్రణాళికలు రూపొందించామని అన్నారు. వర్ధన్నపేట శాసన సభ్యులు ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నేతృత్వంలో పాదయాత్ర జరుగుతుందని మంత్రి అన్నారు. ఆయా జిల్లాల అధ్యక్షులు వారి నేతృత్వంలో పాదయాత్రని విజయవంతం చేసేలా సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. గడిచిన 20 నెలల్లో భారతదేశంలోనే ఏ ప్రభుత్వం చేపట్టలేని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి విజయవంతంగా అమలు జరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు సవివరంగా ఈ యాత్ర ద్వారా ప్రజలకు వివరిస్తామని చెప్పారు. వరంగల్ జిల్లా భద్రకాళి అమ్మవారి ఆశీస్సులతో ఉమ్మడి జిల్లా నేతలు ఐకమత్యంతో సమన్వయంగా పాల్గొనాలని మంత్రి పిలుపునిచ్చారు.సమావేశానికి ముందు నిన్న సాయంత్రం పరమపదించిన వామపక్ష సీపీఐ నేత సురవరం సుధాకర్ రెడ్డికి మౌనం వహిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీళ్లలో పడిన ఎలుక... నీళ్లను తాగిన అంగన్‌వాడీ చిన్నారులు

అంగన్‌వాడీ సిబ్బంది నిర్లక్ష్యం



ప్రజాపక్షం/శివ్వంపేట : అంగన్‌వాడీ సిబ్బంది నిర్లక్ష్యంతో చిన్నారులు తాగే నీటి బిందెలో పడి చనిపోయిన ఎలుక నీటిని తాగిన చిన్నారుల ఘటన మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని రత్నాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రత్నాపూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రానికి శనివారం 10 మంది చిన్నారులు హాజరయ్యారు. అంగన్‌వాడీ టీచర్ నవీన, ఆయా రాజమణి అంగన్‌వాడీ కేంద్రంలో విధులు నిర్వహిస్తూ చిన్నారులకు భోజనం తయారుచేసి వడ్డించారు. భోజనం తిన్న తరువాత విద్యార్థులకు అక్కడ ఉన్న బిందెలోని నీళ్లను విద్యార్థులు తాగారు. అక్కడికి వచ్చిన ఓ చిన్నారి తల్లి తన బిడ్డ నీళ్లకోసం ఏడుస్తుందని నీళ్ల తెద్దామని బిందె వద్దకు వెళ్లి చూడగా అందులో ఎలుకక చనిపోయి ఉండడాన్ని గమనించి అంగన్‌వాడీ టీచర్‌కు విషయం తెలిపింది. అప్పటికే చిన్నారులు ఎలుక పడిన నీళ్ల తాగేశారు.

**హుటాహుటిన నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు**

ఫోన్‌ల ద్వారా విషయం బయటకు పొక్కడంతో హు టాహుటిన చిన్నారుల తల్లిదండ్రులు ఆటోలో విద్యార్థులను నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించా రు. తమ పిల్లలకు ఏమైతదోనని బిక్కుబిక్కుమంటూ రోధిస్తూ ఆసుపత్రి బయటే ఉండిపోయారు.

**చిన్నారులకు ఆపాయం లేదన్న వైద్యులు సీడీపీఓ హేమభార్గవి**

రత్నాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలోని నీళ్ల బిందెలో ఎలుక పడిన నీళ్లు తాగిన విద్యార్థులకు ఎలాంటి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. ఘటన జరగడం దురదృష్టకరం. అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లి విచారణ జరుపుతాం. బాధ్యులపై తప్పకుండా చర్యలు చేపడుతాం.

# హైవేలపై నిఘా నేత్రం..

వేగం మితిమీరితే తప్పదు చలానా...!



ప్రజాపక్షం/రామాయంపేట: రహదారులపై ప్రతి నిత్యం జరిగే ప్రమాదాల్లో అధిక వేగమే ప్రధాన కారణంగా గుర్తించిన పోలీసు, రవాణ శాఖలు సంయుక్తంగా వాహనదారుల వేగ నియంత్రణ కోసం స్పీడ్ గన్స్ వినియోగాన్ని మరింత కట్టుదిట్టం చేస్తున్నారు. హైవేలపై గరిష్ట వేగాన్ని మించితే స్పీడ్ గన్ పసిగట్టి వాహనదారునికి తక్షణమే చలానా పడినట్లు సమాచారం చేరుతుంది. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా జాతీయ రహదారి 44పై స్పీడ్‌గన్ మిషిన్లు అమర్చారు. కొన్ని చోట్ల పోలీసులే స్వయంగా ప్రమాద స్థలాలను గుర్తించి అక్కడ స్పీడ్‌గన్స్ పెడుతున్నారు. తూప్రాన్ సబ్‌డివిజనల్ పరిధిలోని రామాయంపేట నుండి మొదలు కొని తూప్రాన్ వరకు స్పీడ్‌గన్స్ ఏర్పాటు చేశారు. వీటితో వేగనియంత్రణతో పాటు ప్రమాదాలు జరిగే అవకాశాలు తక్కువగా ఉంటాయి. వేగం పెంచితే ప్రమాదానికి గురికావడంతో పాటు ప్రభుత్వానికి చలానా రూపంలో ఆదాయం సమకూరుతుంది. తూప్రాన్ సబ్‌డివిజన్ పరిధిలోని హైవేపై ప్రతి నిత్యం ఏదో ఒక ప్రమాదం జరుగుతూనే ఉంది.

**వేగం విపత్తే అనే విషయాన్ని వాహనదారులు గుర్తుంచుకోవాలి..సిఐ వెంకటరాజాగౌడ్**

రోడ్డుపై ప్రయాణం చేసే సమయంలో వేగం అనేది విపత్తే అని దీంతో కుటుంబాలే చిన్నాభిన్నం అయ్యే ప్రమాదం ఉందనేవిషయాన్ని వాహనదారులు గుర్తుంచుకోవాలని రామాయంపేట సిఐ వెంకటరాజాగౌడ్ అన్నారు. ఉన్నాతాధికారుల ఆదేశాల ప్రతి రోజు వాహన తనిఖీలతో పాటు హైవేలపై, ప్రమాదాలు ఎక్కువ జరిగే ప్రదేశాలు (బ్లాక్ స్పాట్స్)ల వద్ద స్పీడ్‌గన్స్ ఏర్పాటు చేశామన్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకే స్పెషల్‌డ్రైవ్‌లు చేపడుతున్నామని తెలిపారు. హైవేలపై స్పీడ్‌గన్స్ నిబంధనలకు అనుగుణంగా ప్రతి వాహనం నిర్దిష్ట వేగంలోనే వెళ్లాలని, అలాకాకుండా వేగం మించిపోతే స్పీడ్‌గన్స్ వెంటనే రికార్డు చేస్తాయని వాహనం నంబర్ ప్లేట్ ఆటోమెటిక్‌గా స్కాన్ అవుతుందన్నారు. దీంతో చలానా పడుతుందని, మూడుసార్ల కంటే ఎక్కువ తప్పిదం చేస్తే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసే అవకాశం ఉందన్నారు. ప్రయాణించేటప్పుడు గమ్యం ఆలస్యంగా చేరిన సురక్షితంగా చేరుకోవడమే మేలని సిఐ వెంకటరాజాగౌడ్ అన్నారు.

## అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల టీచర్లపై

# చర్యలు తీసుకోవాలి

ఘటనకు కారణమైన వారిని అరెస్టు చేయాలి

ఏఐఎస్‌ఎఫ్ డిమాండ్



ప్రజాపక్షం/భూపాలపల్లి :భూపాలపల్లి జిల్లా కేంద్రంలో అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో పనిచేస్తున్నటువంటి టీచర్లపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్ డిమాండ్ చేశారు. ఏఐఎస్‌ఎఫ్ నాయకులు యుఆర్‌ఎస్ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి అక్కడున్న సమస్యలు తెలుసుకోవడం జరిగిందన్నారు. యుఆర్‌ఎస్ టీచర్ల ఐక్యత లేకపోవడం వల్లనే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా టీచర్లు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ కక్ష సాధింపు చర్య కోసమే తాగేది మంచినీళ్లలో విషపూరిత రసాయనాలు కలపడం చాలా సిగ్గుచేటు అని అన్నారు. వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకొని బాధ్యుడిపై చట్టరీత్యా శిక్షించాలని కోరారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా యుఆర్‌ఎస్ పాఠశాల టీచర్లు అందరిని తొలగించాలని కోరారు. అస్వస్థతకు గురైన 11 మంది విద్యార్థులను కార్పొరేట్ వైద్యం అందించాలని కోరారు. యుఆర్‌ఎస్ టీచర్లపై చర్యలు తీసుకోకపోతే అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని జోసెఫ్ హెచ్చరించారు.

**బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం:సిఐ నరేష్ కుమార్**

భూపాలపల్లి అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ లో త్రాగునీటిలో విషపదార్థం కలిపిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ తెలిపారు. విషయమై భూపాలపల్లి మండల విద్యాధికారి అజ్మీరా దేవానాయక్ సమర్పించిన పిటిషన్ మేరకు భూపాలపల్లి పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఈ ఘటనలో 11మంది విద్యార్థులు అనారోగ్యానికి గురై భూపాలపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించగా, వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు. విద్యార్థుల ప్రాణాలకు ముప్పు కలిగించే ఈ తరహా చర్యల్లో పాల్గొన్న వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఈ ఘటనకు సంబంధించిన ప్రతి అంశంపై సవివరమైన దర్యాప్తు కొనసాగుతున్నదని డి. నరేష్ కుమార్ తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో వనమహోత్సవం

ప్రజాపక్షం/చిట్యాల:చిట్యాల హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు శ్రీరామ్ రఘుపతి ఆధ్వర్యంలో వనమహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి కోడెపాక రఘుపతి హాజరై స్కూల్ ఆవరణంలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంఈఓ ర ఘుపతి మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు వి ధిగా పాఠశాలలో, గృహాలు, ఖాళీ స్థలాల్లో మొ క్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని తద్వారా ముందు తరాలను కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంలో పొలాల అమావాస్య వేడుకలు

ప్రజాపక్షం/కాళేశ్వరం:జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరంలో శనివార పొలాల అమావాస్య వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. రైతన్నలకు వ్యవసాయ పనుల్లో చేదోడు వాదోడుగా ఉన్న తమ ఎద్దులను దైవ సమానంగా భావించి వాటికి రకరకాల పూలు,నెమలి పింఛాలతో అలంకరించి ఆకర్షణీయంగా తీర్చిదిద్ది పూజించారు.అనంతరం వాటికి గారెలు,బూరెలు,పాయసం తదితర పదార్థాలను నైవేద్యంగా సమర్పించి సాయంత్రం వేళల్లో ఎద్దులను గ్రామ వీధుల గుండా తిప్పి అనంతరం ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేయించి రైతులు పొలాల అమావాస్య వేడుకలు వైభవంగా జరుపుకున్నారు

## ఉపాధి హామీ పథకం తెచ్చిందే కాంగ్రెస్



ప్రజాపక్షం/నెక్కొండ:యావత్ భారత దేశంలో నిరుపేదలకు పని కల్పించాలనే ఉద్దేశంతో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి హామీ పథకం తీసుకొచ్చిందని, నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని అప్పలరావుపేట తదితర గ్రామాలలో ఉపాధి హామీ పథకంలో గతంలో పూర్తి అయినవి ప్రస్తుతం మంజూరైనవి పలు పనుల కార్యక్రమాలను ఆయన ప్రారంభించి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలను ప్రాంతాలు, మతాలు, కులాలుగా, కాకుండా అందరినీ ఒకేలా చూసిన ఘనత కాంగ్రెస్ పార్టీ ఇందిరాగాంధీ కుటుంబం దాని కొందరు కావాలని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ప్రజలు గతంలో చేసిన అభివృద్ధిని చూసి తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా అదనపు పీడీ రేణుక, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఉపాధి హామీ పథకం ఏ పీ ఓ జాకబ్, టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ నర్సంపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ లు రావుల హరీష్ రెడ్డి, పాలాయి శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదునూరి సాయి కృష్ణ, ఈ జీ ఎస్ సిబ్బంది, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అస్తమించిన ఎర్ర సూర్యుడు

సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాష్ మియా



ప్రజాపక్షం/ఖిలా వరంగల్:సిపిఐ జిల్లా కార్యాలయం తమ్మెర భవన్ శివనగర్ లో కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది జిల్లా కార్యదర్శి షేక్ బాష్ మియా మాట్లాడుతూ, కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి, విద్యార్థి రాజకీయాలనుండి తన ప్రస్థానాన్ని ప్రారంభించి ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా దేశవ్యాప్తంగా విద్యార్థుల యువజనుల సమస్యలపై ఉద్యమాలు నిర్వహించడంతోపాటుగా భారత కమ్యూనిస్టు పార్టీ లో పనిచేస్తూ అత్యున్నత స్థాయిలో జాతీయ ప్రధాన కార్యదర్శిగా రెండుసార్లు ఎన్నికై రైతుల కార్మికుల మహిళల పేద మధ్య తరగతి ప్రజల సమస్యల పరిష్కారం కోసం దేశం మొత్తంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహించే విధంగా కార్యాచరణ రూపొందించి అమలు చేసిన మహోన్నత వ్యక్తి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు మేకల రవి, ఖిలా వరంగల్ మండల కార్యదర్శి దండు లక్ష్మణ్ వరంగల్ మండల కార్యదర్శి గుండె బద్రి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్, డిహెచ్‌పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘీ ఎలేందర్ ఏఐఎస్ఎఫ్ ల్యాదర్ల శరత్, బికే యం యు జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కపెల్లి రమేష్, బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి, జిల్లా కౌన్సిల్ సభ్యులు ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు చీరల పంపిణీ

ప్రజాపక్షం/నడికుడ :హుజూరాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు హనుమకొండ జిల్లా నడికుడ మండలంలోని అన్ని 5 హై స్కూల్స్, 7అప్పర్ ప్రైమరీ స్కూల్స్, 13 ప్రైమరీ స్కూల్స్ లలో పనిచేస్తున్న 41 మంది మధ్యాహ్న భోజన కార్మికులకు చీరలను ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ మండల అభివృద్ధి అధికారి విమల (ఎంపీడీఓ) చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనము వండేవారు చాలా పేదవారని, సుచి, శుభ్రత పాటిస్తూ రుచికరమైనటు వంటి ఆహారము పిల్లలకి అందిస్తున్నటువంటి వీరికి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు చీరలు అందించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు పి జయ, ఉపాధ్యాయ బృందం మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చినటువంటి మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

## గొల్ల కురుమలను అక్రమ అరెస్టులు చేయడం సరికాదు



ప్రజాపక్షం/చిట్యాల:గొల్ల కురుమలను అక్రమ అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో బంధించడం ప్రభుత్వానికి సరికాదని గొల్ల కురుమల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గొర్రె అనిల్ యాదవ్ అన్నారు. గొల్ల కురుమలు అందరు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం గొర్ల కాపరులను పట్టింపు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందని ప్రభుత్వ వైఖరిని కండిస్తూ భూపాలపల్లి జిల్లా జేడీ కార్యాలయని శనివారం ముట్టడి కార్యక్రమం ఉండగా ముందస్తు గా తెల్లవారు జామున చిట్యాల పోలీసులు యాదవ సంఘం నాయకులను అరెస్టు చేసి అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్లో నిర్బంధించారు. ఈ సంధర్బంగా గొర్ల మేకల కాపరుల జిల్లా ప్రధాన కార్యదర్శి గొర్రె అనిల్ యాదవ్ మాట్లాడుతూ గొర్ల మేకలకు నట్టల మందులు పంపిణీ చేయాలని, గొర్ల మేకల మేత కోసం 559,1016 జీవోల ప్రకారం ప్రభుత్వ భూములు సొసైటీలకు ఇవ్వాలన్నారు. అలాగే వివిధ ప్రమాదాలో మృతి చెందిన గొర్ల కాపరులకు 10 లక్షల ఎక్స్ గ్రేషిన్,గొర్లు మేకలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వం రెండో విడుత గొర్లు లేదా నగదు బదలీ ఇవ్వాలని, లేదంటే గొల్ల కురుమలను అందరినీ ఏకం చేసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గొల్ల కురుమల సంఘం మండల అధ్యక్షుడు మర్రి నరేష్ యాదవ్, గ్రామ సంఘం అధ్యక్షుడు కోడారి రవి యాదవ్, యూత్ అధ్యక్షులు వేముల హరీష్ యాదవ్, సంఘం జిల్లా నాయకులు కట్టే కొల్ల రాజు,కోశాధికారి యాదండ్ల మహేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత



ప్రజాపక్షం/రామాయంపేట:నారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్సలు పొందిన బాధిత వ్యక్తికి ముఖ్యమంత్రి సహాయనిది చెక్కును శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిడి సిద్ధరాములు అందజేశారు. మండల పరిధిలోని కోనాపూర్ గ్రామానికి చెందిన పాపయ్యగారి సంజీవరెడ్డికి 28వేల సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశా రు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈకార్యక్రమంలో గ్రామకమిటీ అధ్యక్షులు గడ్డం సురేష్, పిఎసిఎస్ డైరెక్టర్ మహిపాల్‌రెడ్డి, మామిడి సతీష్ పాల్గొన్నారు.

## వివేకానంద విద్యాలయంలో అంతరిక్ష దినోత్సవ వేడుకలు

ప్రజాపక్షం/రామాయంపేట:రామాయంపేట పట్టణంలోని వివేకానంద విద్యాలయంలో శనివారం అంతరిక్ష దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా విద్యార్థులు తయారు చేసిన స్పేస్ సంబంధిత ప్రాజెక్టులు ప్రదర్శనలో ఉంచారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాధికారి శ్రీనివాస్ ప్రాజెక్టులను పరిశీలించి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన మిని ప్లాంటోరియంను వీక్షించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ ప్రాజెక్టులు తయారు చేసి విజయాలు సాధించాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమ్మన్నగారి రాంకుమార్ మాట్లాడుతూ ప్రతి ఏటా అంతరిక్ష దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న వైజ్ఞానిక ప్రదర్శనలకు విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఆసక్తి కనబరుస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు రాంప్రసాద్,నిమిషతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి:సిఐ



ప్రజాపక్షం/రామాయంపేట: వినాయక చవితి వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని రామాయంపేట సిఐ వెంకటరాజాగౌడ్ సూచించారు. శనివారం పట్టణంలోని మెహెర్ సాయి ఫంక్షన్‌హాల్లో పీస్‌కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమజ్జనం పూర్తయ్యేవరకు ఎలాంటి ఆటంకాలు లేకుండా వేడుకలు జరుపుకోవాలన్నారు. నిర్వాహకులు తప్పనిసరిగా మండపాలకు అనుమతులు పొందాలన్నారు. డిజే సౌండ్‌కు అనుమతులు లేవని ఎవరైనా డిజే సౌండ్ పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. తహశీల్దార్ , ఎస్ఐలు , పోలీస్ సిబ్బంది, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# యూరియా కృత్రిమ కొరత సృష్టించి ప్రభుత్వాన్ని బదనాం చేస్తున్నారు

హసన్ పర్తి పిఏసిఎస్ చైర్మన్ బిల్లా ఉదయ్ రెడ్డి



ప్రజాపక్షం/హసన్ పర్తి : యూరియా కృత్రిమ కొరత సృష్టించి ప్రభుత్వాన్ని బదనాం చేస్తున్నారని,పాలకుర్తి మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శుక్రవారం హసన్ పర్తి పిఏసిఎస్ లో యూరియా బస్తాలు ఇస్తుండగా వచ్చి రైతులను తప్పుదోవ పట్టించడానికి రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం సరికాదని హసన్ పర్తి పిఏసిఎస్ చైర్మన్ బిల్లా ఉదయ్ రెడ్డి అన్నారు. హసన్ పర్తి పిఏసిఎస్ సమావేశపు హాలులోశ నివారం వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కె ఆర్ నాగరాజ్ ఆదేశాల మేరకు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులను నట్టేట ముంచి వరి వేస్తే ఉరి అని, కొంచెం కూడా ఇంకిత జ్ఞానం లేకుండా మళ్లీ రైతు దగ్గరికి వచ్చి రెచ్చగొడుతున్నారని అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ఎంపీలు కేంద్రంలో రావలసిన ఇంకా రెండు లక్షల మెట్రిక్ టన్నులు బదులుగా ఇంకొక 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా ఇప్పించడం జరిగిందని, జిల్లా అగ్రికల్చర్ ఆఫీసర్ తో వర్ధన్నపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడి హసన్ పర్తి పెద్ద మండలం అయినందుకు యూరియా ఎక్కువ సరఫరా చేసేందుకు సహకరిస్తున్నారని, కచ్చితంగా ప్రతి ఒక్క రైతుకు అదేవిధంగా చర్యలు తీసుకుంటాం అని, ఎవరూ అధైర్య పడొద్దని అన్నారు.తెలంగాణకు రావలసిన పది లక్షల టన్నుల యూరియాను ఇవ్వకుండా నాలుగు లక్షల 50 వేల టన్నుల యూరియాను ఇవ్వడం వల్ల యూరియా కొరత ఉందని, ఉత్తర భారతదేశానికి యూరియా పూర్తిస్థాయిలో సప్లై చేసి దక్షిణా భారతదేశానికి మనకు ఇవ్వకపోవడం ఏమిటి అని ప్రశ్నించారు.మిగతా 5, లక్షల టన్నుల యూరియాను తెలంగాణ రాష్ట్రానికి ఇవ్వకపోవడం బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీఆడుతున్న నాటకం అని అన్నారు. కావాలని తెలంగాణ రాష్ట్రంలో యూరియా కృత్రిమ కొరతగా సృష్టించి ప్రజా ప్రభుత్వాన్ని బదనాం చేయడానికి చూస్తున్నారని అన్నారు. గత బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాల పాలనలో యూరియా కోసం క్యూ లైన్ లో నిలబడి బీపీ డౌన్ అయి గుండె నొప్పులు వచ్చి చనిపోయిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది అని అన్నారు. పజలను, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేయడానికి బిఆర్ఎస్ బిజెపి ఆడుతున్న నాటకమని మాట్లాడారు. ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ తంగేలపల్లి తిరుపతి, వంగపాడు పిఏసిఎస్ చైర్మన్ మెరుగు రాకేష్ గౌడ్, పెగడపల్లి పిఏసిఎస్ చైర్మన్ చల్ల గోపాల్ రెడ్డి,మండల కిసాన్ సెల్ వట్టే శ్రీనివాస్ రెడ్డి, మహిళా మండల అధ్యక్షురాలు జోరుకపూల, తోకల లక్ష్మారెడ్డి, ఆరెల్లి వెంకటస్వామి, మదన్ గౌడ్, శ్రీరామ్, బండ రత్నాకర్ రెడ్డి, గొర్రె కిరణ్ కుమార్, భూక్య రాజ్, చరణ్, సురేందర్, స్వాతి, సునీల్, బిగుల్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రేగోడ్‌లో తుప్పు పడుతున్న మినీ అంబులెన్స్

**ప్రజాపక్షం/రేగోడ్:** రేగోడ్ అత్యవసర వైద్య సేవలు ఉపయోగించాల్సిన మినీ అంబులెన్స్ నిరుపయోగ మారింది రేగోడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసర వైద్య సేవల కోసం వైద్య ఆరోగ్యశాఖ అధ్వర్యంలో నడిపించాల్సిన మినీ అంబులెన్స్ ఒక రోజు కూడా నడిపించలేదు రేగోడ్ మండలానికి 108 వాహనాన్ని మంత్రి దామోదర్ రాజనర్సిహ కేటాయించడంతో మినీ అంబులెన్స్ తో ఎలాంటి ఉపయోగం లేకుండా పోయింది ఆస్పత్రి ఆవరణలోనే నిలిచి పోయింది. మినీ అంబులెన్స్ ను వైద్యశాలకు కేటాయిస్తే ఉపయోగ పడేదని నిరుపయోగ ఉంచడం వల్ల ఎటు పనికి రాకుండా పోయిందని ప్రజలు అంటున్నారు

## వాణిజ్య వర్తక వ్యాపారాలను తనిఖీ

**ప్రజాపక్షం/నిజాంపేట్:**మెదక్ జిల్లా ఎస్పి గారి ఆదేశాల మేరకు ఈ రోజు నిజాంపేట యస్ఐ రాజేష్ గారి ఆధ్వర్యంలో, నార్కోటిక్ డిటెక్షన్ డాగ్ ద్వారా నిజాంపేట మండల కేంద్రం లోని వాణిజ్య, వర్తక మొదలగు దుకాణాలలో తనిఖీ నిర్వహించనైనది. ఎవరైనా నిజాంపేట మండలంలో ప్రభుత్వ నిషేధిత/ ప్రజలకు హాని కలిగించే మత్తు పదార్థాలను గాని, గంజాయి మొదలగు వాటిని విక్రయిస్తే చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని నిజాంపేట యస్. ఐ రాజేష్ తెలిపారు.

## డిజె నిర్వాహకులను బైండోవర్ చేసిన స్థానిక పోలీసులు

**ప్రజాపక్షం/నిజాంపేట్:**నిజాంపేట మండల కేంద్రం లోని డీజే నిర్వాహకులను మండల తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రీతి సమక్షంలో స్థానిక పోలీసులు బైండోవర్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రెవిన్యూ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ గణేష్ మండపాల వద్ద కానీ ఎక్కడైనా డీజేలు పెట్టుకోవాలంటే పై అధికారుల పర్మిషన్ తప్పకుండా తీసుకోవాలనారు. ఎలాంటి పర్మిషన్లు లేకుండా డీజే లు నడిపించినట్లయితే వారిపై చట్టపరమై న చర్యలు తీసుకొని కేసులు నమోదు చే యడం జరుగుతుందన్నారు. ఒకవేళ ప ర్మి షన్లు తీసుకున్నా కానీ ఇతరులకు ఇ బ్బం ది కాకుండా సౌండ్ తక్కువ పెట్టుకు ని డీజేలునడిపించుకోవచ్చన్నారు.ఈకార్యక్రమంలోకానిస్టేబుల్,తదితరులుపాల్గొన్నారు.

## వినాయక మంటపాలకు ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి :ఎస్ఐ

**ప్రజాపక్షం/రేగోడ్:** రేగోడ్ మండలంలోని ఆయా గ్రామాల్లో వినాయక చవితి ఉత్సవాలు ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని మండపాల ఏర్పాటు నిర్మాకులు ముందుగానే పోలీస్ స్టేషన్ నుండి హనుమాతి పొందాలని రేగోడ్ ఎస్ఐ పోచయ్య అన్నారు మండపాల కమిటీ సభ్యుల వివరాలను తెలిపాలని అన్నారు. మండపాల వద్ద డీజేకు హనుమతి లేదు అన్ని అన్నారు. రాత్రి వేళల్లో మండపం వ ద్ద కమిటీ సభ్యుల కాపలా ఉండాలని అన్నారు నిమజ్జనం సమయంలో పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని అన్నారు .

# మట్టి వినాయకులనే ప్రోత్సహించాలి

### వెల్దుర్తి ఎస్ఐ రాజు




**ప్రజాపక్షం/వెల్దుర్తి:**గణేష్ మండలి నిర్వాహకులు కచ్చితంగా నిబంధనలు పాటించాలని వెల్దుర్తి ఎస్ఐ రాజు తెలిపారు శనివారం వెల్దుర్తి మండలం లోని గణేష్ మండపాల నిర్వాహకులతో పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ మండలి వద్ద పూజా కార్యక్రమాల్లో క్యూ పద్ధతి పాటించాలని గణేష్ ప్రతిమలు కూర్చోబెట్టే ప్రదేశంలో షెడ్ నిర్మానంలో మంచి నాణ్యత గల షెడ్డు నిర్మించుకోవాలని తెలిపారు. గణేష్ మండపాల వద్ద అనుమానాస్పదగా బ్యాగులు ప్లాస్టిక్ సంచులు వదిలినట్లయితే వాటిని తాకరాదని అట్టి సమాచారాన్ని పోలీస్ అధికారులకు తెలియజేయాలని ఆయన కోరారు మండపాల వద్ద ప్రత్యేకంగా లైటింగ్ సౌకర్యం కోసం మంచి నాణ్యత గల వారితో పాటు లైటింగ్ సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవాలని పూర్తి సురక్షితమైన కవర్‌తో ఉన్న ఫ్లడ్ లైట్స్ మాత్రమే వాడాలని ఆయన అన్నారు. వీలైనంతవరకు మట్టితో చేసిన తక్కువ ఎత్తుగల గణపతిలను ప్రోత్సహించాలని పర్యావరణాన్ని కాపాడాలని ఆయన అన్నారు. గణేష్ ఉత్సవాల్లో టపాసులు నిషేధమని ఎవరు టపాసులు కాల్చరాదని నిమజ్జనం రోజున పోలీస్ వారు జారీ చేసిన నియమ నిబంధనలు పాటిస్తూ విగ్రహాన్ని క్యూ పద్ధతిలో తీసుకెళ్లాలని ఆయన కోరారు. నిమజ్జనం రోజున వినాయక విగ్రహం తీసుకుని వచ్చే రోడ్డులో కరెంటు వైర్లు చూసుకుని ఎక్కడ ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ముందుగానే అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన నిర్వాహకులను కోరారు. అటువంటి వాటిలో గం లోనే ప్రోక్లైన్స్ ద్వారా పెద్దపెద్ద మట్టి గుంతలు తీయడం వల్ల అక్కడ నీరు ఎక్కువగా ఉన్నట్టు కనబడుతుందని, అటువంటి ప్రదేశాలలో సంబంధిత పెద్దవారు సరైన జాగ్రత్త తీసుకొని గణేష్లను నిమజ్జనం చేయాలని వారు కోరారు.మంటపాలనిర్వాహకులుతదితరులు పాల్గొన్నారు.

# నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టాలి

**ప్రజాపక్షం/మహాదేవపూర్;**మహాదేవపూర్ మండలకేంద్రంలోని మధ్యాహ్న భోజన కార్మికులకు సంబందించిన నిధుల దుర్వినియోగంపై ఆర్డిఓ స్థాయి అధికారిచే విచారణచేపట్టాలని నేషనల హూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ ఇంచార్జి కొరిపెల్లి ప్రశాంత్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా విద్యాధికారి రాజెందర్‌కు వినతిపత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాదేవపూర్ మండలకేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికులకు సంబందించిన నిధుల్లో అవకతవకలుజరిగాయని 2018 నుండి 25 వరకు మండల విద్యావనరులకు వచ్చిన నిధులు ఎన్ని,ఖర్చైన నిధులు వాటి వివరాలు,డిజిటలైజేషన్ కు సంబందించి వచ్చిన టివీలు,ఆధార్ కిట్లు,ప్రింటర్లు వాటి వివరాలు,ప్రాథమిక,ఉన్నత పాఠశాలల్లో పని చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల వివరాలు,విద్యా వనరుల కేంద్రంలో పని చేస్తున్న సిబ్బంది అర్హతలు,హోదా లు, ఖాళీల వివరాలు,వృత్యంతర శిక్షణలో వచ్చిన నిధులు ,ఖర్చుల వివరాలు,మధ్యాహ్న భోజన కార్మికుల నిధులు దారి మళ్లించారని వచ్చిన వార్తా కథణాలకు సంబందించి ఉన్నతాధికారులతో జరిపించిన విచారణ చేపడితే దానికి సంబందించిన వివరాలకు సంబందించి ఆర్టి యాక్ట్ ప్రకారం అందించాలని వినతి పత్రంలో కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఇంచార్జి ద్యాగల శ్రీనివాస్,భూపలాపల్లి చైర్మెన్ భూక్య నరేష్ నాయక్,జనరల్ సెక్రెటరీ బానోతు నరేష్,సుంకె మధు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించాలి

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు




**ప్రజాపక్షం/భూపాలపల్లి :**విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించి మన జిల్లాకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు తేవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రం లోని ఆచార్య జయశంకర్ సార్ విగ్రహం నుండి అంబేడ్కర్ స్టేడియం వరకు ఏర్పాటు చేసిన క్రీడా దినోత్సవ రన్ కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుతో పాటు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే పాల్గొని క్రీడా జ్యోతిని వెలిగించి జెండా ఊపి క్రీడా రన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ క్రీడా యూనివర్సిటీతో పాటు జిల్లా కేంద్రాలలో క్రీడామైదానాలను ఏర్పాటు చేస్తూ క్రీడలకు ప్రాధాన్యత నిస్తుందని అన్నారు.ప్రభుత్వం విద్యాతో పాటు సమాంతరంగా క్రీడలకు అత్యున్త ప్రాధాన్యత కల్పిస్తూ క్రీడా యూనివర్సిటీ ఏర్పాటు చేసిందని తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించాలని ఉద్దేశ్యంతో అన్ని జిల్లా కేంద్రాలలో క్రీడా మైదానాల ఏర్పాటు మొదలు పెట్టడం జరిగిందని యువత మత్తు పదార్థాలకు ఇతర వ్యసనాలకు బానిసలు కాకుండా క్రీడల్లో పాల్గొని ప్రతిభ కనబరచాలని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్పి కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మి, జిల్లా క్రీడల శాఖ అధికారి రఘు, అధికారులు, అనధికారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాళీమాతకు అమావాస్య అభిషేకాలు

**ప్రజాపక్షం/వెల్దుర్తి:**మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం మన్నెవారి జలాల్ పూర్ గ్రామంలోని శ్రీ కాళికామాత దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసం అమావాస్య పురస్కరించుకొని అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు, అష్టోత్తర నామాలతో పూజా కార్యక్రమం నిర్వహించారు. రంగురంగుల పూల మాలలు పట్టు వస్త్రలతో అమ్మవారిని అందంగా అలంకరించి ధూప దీప నైవేద్యాలు సమర్పించి భక్తులకు దర్శనం కల్పిస్తున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలోఆలయ వ్యవస్థాపకుడు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు సుదర్శన్, ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి, కోశాధికారి శ్రీనివాస్ చంద్రం, ఉజ్జిని చంద్రం గౌరవ, అధ్యక్షులు రామారావు, గౌరవ అధ్యక్షులు లక్ష్మణ్, వెంకటేశం, నరేందర్ రెడ్డి, బోధన్ సాయిల్ , ధ్యాన ప్రచార మాస్టర్ గణేష్, మాస్టర్ శంకర్ గౌడ్, మెదక్ బ్రహ్మర్షి పితామః పత్రీజీ దివ్య మార్గదర్శకత్వంలో మరియు కమిటీ మెంబర్స్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీవిద్య పాఠశాల బెస్ట్ ప్రిన్సిపాల్‌కు సర్వేపల్లి రాధాకృష్ణ అవార్డు




**ప్రజాపక్షం/పాపన్నపేట:**శ్రీవిద్య పాఠశాలకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ నేషనల్ అవార్డు దక్కింది. శనివారం హైదరాబాద్ లోనీ నియో కన్వెన్షన్ లో ఏడోటెక్ ఎక్స్పో ఆధ్వర్యంలో బెస్ట్ ప్రిన్సిపల్స్ అవార్డులు అందజేశారు. మెదక్ జిల్లాలో 8 పాఠశాలలు ఎన్నికయ్యాయి. అందులో మండల కేంద్రమైన పాపన్నపేటకు చెందిన శ్రీవిద్య పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ గుప్తా, కరెస్పాండెంట్ నిట్ట లాక్షప్ప, సుమన్ లకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ అవార్డు దక్కింది. గ్రామీణ ప్రాంతంలో అత్యుత్తమైన విద్యతో పాటు, వ్యక్తిత్వ వికాసం, సాంస్కృతిక, క్రీడా రంగంలో రాణిస్తున్నందుకు అవార్డుకు ఎన్నికయింది. పాఠశాలకు జాతీయ అవార్డు రావడంతో శ్రీవిద్య పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు.

## నానో యూరియాతో నత్రజని సామర్థ్యం పెరుగుతుంది



**ప్రజాపక్షం/మెదక్ :**నానో యూరియా వల్ల నత్రజని వినియోగ సామర్థం పెరుగుతుందని మండల వ్యవసాయ అధికారి ఎస్ బాల్ రెడ్డి తెలిపారు. రైతులకు పెట్టుబడి ఖర్చు తగ్గుతుందన్నారు. శనివారం మెదక్ జిల్లా హావేలీ ఘనపూర్ మండలం వాడి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి ఎస్ బాల్ రెడ్డి, ఏఈఓలు స్వాతి, రాకేష్ ఆధ్వర్యంలో రైతులు యామిరెడ్డి, మల్లారెడ్డి, కిషన్ రెడ్డి, విఠల్ పంట పొలాల్లో డ్రోన్ ద్వారా నానో యూరియాను పిచికారీ చేశారు. అనంతరం ఎస్ బాల్ రెడ్డి మాట్లాడుతూ రసాయన ఎరువులకు ధీటుగా నానో యూరియా వాడటం వల్ల అద్భుత ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. నానో తో పర్యవరణ పరిరక్షణతోపాటు పోషక విలువల సామర్థం ఎక్కువ ఉంటుందని నేలకు, పంటకు మేలు జరుగుతుందన్నారు. ప్రతి ఒక్క రైతు నానో యూరియా ఉపయోగించుకోవాలని సూచించారు.

## అక్షయ ఫౌండేషన్ సామాజిక సేవలు భేష్

**ప్రజాపక్షం/శివ్వంపేట :** విధ్యార్థులకు ప్రతినిత్యం అక్షయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందిస్తున్న సామాజిక సేవలు బేష్ అని తిమ్మాపూర్ హెచ్ అభిలాష్ అన్నారు. శనివారం మండలంలోని తిమ్మాపూర్ ప్రభుత్వ పాఠశాలలోని విధ్యార్థులందరికి అక్షయ ఫౌండేషన్ ఆధ్వర్యంయలో స్కూల్ బ్యాగులు, నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ అక్షయ ఫౌండేషన్ సామాజిక సేవ కార్యక్రమాలను మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విధ్యార్థులకు అదించాలని సూచించారు. కార్యక్రమంలో అక్షయ ఫౌండేషన్ సభ్యులు బోయిని సురేశ్‌యాదవ్(చిన్న యాదవ్) మహేశ్, పవన్, ప్రవీణ్, నిఖిల్, సంపత్, వినయ్ ఉపాధ్యాయులు లావణ్యయ, భాగ్యలక్ష్మి తదితరులు ఉన్నారు.

## అనారోగ్యంతో మహిళ ఆత్మహత్య..

**ప్రజాపక్షం/బెజ్జంకి:**అనారోగ్యంతో మహిళ మనస్తాపానికి గుర్తై క్రిమి సంహారక మందు సేవించి వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలో శనివారం చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల మేరకు రేవోజు లక్ష్మీ (55) గత కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో భాధపడుతూ కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న తగ్గకపోవడంతో జీవితంపై విరక్తి చెంది మనస్తాపానికి గుర్తై శుక్రవారం పురుగుల మందు సేవించి తమ వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది.మృతురాలి కూతురు ముమ్మడి వాసవి ఇచ్చిన పిర్యాధు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బి.సౌజన్య తెలిపారు.

## నిధులు మంజూరు పట్ల హర్షం

**ప్రజాపక్షం/సిద్ధిపేటఅర్బన్:**సిద్ధిపేట అర్బన్ మండలం పాండవపురం గ్రామానికి నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి నిధులు మంజూరు పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. శనివారం గ్రామంలో కెసిఆర్,హరీష్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు బైరి రాజు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో భాగస్వాములై,గత ఐదు సంవత్సరాలుగా గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్తూ ప్రస్తుతం నూతన భవనం మంజూరు పట్ల సంతోషంగా ఉందని అన్నారు. బిఆర్ఎస్ హయంలో ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పడిన నాటి నుండి ప్రత్యేక గ్రామ పంచాయతీ భవనం లేకపోవడం కొంత ఇబ్బందిగా ఉండేదని ప్రస్తుతం నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరితో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ నాయకులు,గ్రామప్రజలు తదితరులు పాల్గోన్నారు.

## సోలార్ లైట్ ఏర్పాటుపై హర్షం

**ప్రజాపక్షం/సిద్ధిపేటఅర్బన్:**సిద్ధిపేట అర్బన్ మండలం పొన్నాల గ్రామ పరిధిలోని భట్టిరామన్నపల్లిలో మెదక్ ఎంపి రఘునందన్‌రావు తన నిధులతో సుమారు 1.20లక్షల రూపాయల నిధులతో సోలార్‌లైట్‌ను గ్రామంలో ఏర్పాటు చేయడం పట్ల గ్రామ బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం రాత్రి సోలార్‌లైట్ వద్ద పూజా కార్యక్రమాన్ని నిర్వహించి ఎంపి రఘునందన్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిజెపి నాయకులు కరుణాకర్,నరేష్,పాండరి,రాజశేఖర్, కుమార్ ,గోపి, చింటూ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన కోడూరు శివకుమార్‌గౌడ్

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన నర్సమ్మ అనారోగ్యంతో మృతి చెందగా కొన్నె గ్రామానికి చెందిన సామాజిక సేవకులు కోడూరు శివకుమార్ గౌడ్ విషయం తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి అంత్యక్రియలకు రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయులు, సంపత్, మల్లారెడ్డి, మైపాల్‌రెడ్డి, శ్రీనివాస్, శ్రీకాంత్, అభినయ్, క్రాంతికుమార్, నవీన్, రాములు, అశోక్, బిక్షపతి, రమేష్, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో విఫలమైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య అన్నారు. శనివారం ఐద్వా మండల కమిటి సమావేశం స్థానిక ఆఫీసులో బాశెట్టి శోభ అద్యక్షతన జరుగగా అహల్య హాజరై మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టడంలో విఫలమయ్యాయన్నారు. మహిళలపై చిన్నారులపై దాడులకు కారణమైన వెబ్ సిరీస్ బ్యాన్ చేయాలన్నారు. యువతను నిర్వీర్యం చేసే గంజాయి, మద్యాన్ని నియంత్రించాలన్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి నిర్మల, కావ్య, శిరీష, కవిత, తదితరులు పాల్గొన్నారు.

## కక్ష్యసాధింపు చర్యలు మానుకొని దేశాభివృద్ధిపై దృష్టిపెట్టాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జి.నాగయ్య

**ప్రజాపక్షం/తొర్రూరు :** ప్రతిపక్ష పార్టీలపై కక్ష్య సాధింపు చర్యలు మానుకొని దేశాభివృద్ధిపై దృష్టి పెట్టాలని కేంద్ర ప్రభుత్వానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.నాగయ్య హితవు పలికారు. తొర్రూరు పట్టణ కేంద్రంలోని తిరుమల ఫంక్షన్ హాల్‌లో రెండు రోజుల పాటు నిర్వహించిన సిపిఎం జిల్లా రాజకీయ శిక్షణ తరగతులకు రెండవ రోజు హాజరైన నాగయ్య మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాల సంక్షేమం, సుపరిపాలన పేరుతో ప్రవేశపెట్టిన రాజ్యాంగ బిల్లును ప్రతిపక్షాల నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిరపర్చేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును తీసుకువచ్చిందన్నారు. భారతదేశ ఫెడరల్ వ్యవస్థను దెబ్బతీసేందుకు ఉద్దేశించిన నిరంకుశ చట్టాన్ని బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిందే తప్ప అవినీతిని అంతమొందించడానికి కాదని విమర్శించారు. ప్రతిపక్ష నేతలపై కేంద్రం దర్యాప్తు సంస్థలను ప్రయోగిస్తున్న ఈ ప్రతీకార రాజకీయ శకంలో ఈ బిల్లు కచ్చితంగా రాజకీయ ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకోవడానికేనని అన్నారు.పెట్టుబడిదారుల అండతో మూడవసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ పార్టీ కర్రెగుట్టలో విలువైన ఖనిజాలను కార్పొరేట్ సంస్థలకు దాచిపెట్టడానికేనని, ఆదివాసులకు అండగా ఉండి పోరాడుతున్న మావోయిస్టులను లక్ష్యంగా చేసుకొని బూటకపు ఎన్‌కౌంటర్‌లతో వందలాది మందిని చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. అన ంతరం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు గునిగంటి రా జన్న ప్రిన్సిపాల్‌గా వ్యవహరించిన రెండవ రోజు శి క్షణ తరగతుల ముగింపు సందర్భంగా జిల్లా కార్యద ర్శి సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో పోరాటాలు చేయాలన్నా రు.జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గునిగంటి రాజన్న, కుంట ఉపేందర్, ఆకుల రాజు, జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, తొర్రూరు మండల కార్యదర్శి ఎండి. యాకూబ్, మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ హితం కోసం మట్టి ప్రతిమలను పూజించండి

### నగర మేయర్ గుండు సుధారాణి

**ప్రజాపక్షం/ఖిలావరంగల్:**శనివారం బల్దియా ప్రధాన కార్యాలయ కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నగర మేయర్, కమీషనర్ చాహాత్ బాజ్ పాయి లు పాల్గొని మట్టి వినాయక విగ్రహాలను మెప్మా ఆర్.పి.లు, ఎస్ హెచ్ జిలు, బల్దియా సిబ్బందికి పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు గా బల్దియా ఆధ్వర్యంలో కాలుష్య నియంత్రణ మండలి ద్వారా కేటాయించే మట్టి వినాయకులను మెప్మా, బల్దియా సిబ్బందికి పంపిణీ చేస్తున్నామని, ఈ సంవత్సరం సుమారు 50 వేల విగ్రహాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వివిధ రకాల రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసే విగ్రహాల వల్ల ఏర్పడిన కాలుష్యంతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతోందని అన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించి భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన, అందమైన సమాజాన్ని ఇవ్వాల్సిన బాధ్యత మనపై ఉందని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఇందుకోసం నగర ప్రజలకు ఆదర్శం గా నిలవడానికి బల్దియా తరపున ఆర్.పి.లు, ఉద్యోగులు, సిబ్బంది కి మట్టి విగ్రహాలను అందజేయడం జరిగిందని, నగర ప్రజలు పర్యావరణ స్ఫూర్తిని కొనసాగిస్తూ మట్టి వినాయకులను ప్రతిష్టించి పూజించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదనవు కమిషనర్ జోనా, సి హెచ్ ఓ రమేష్,సి.ఎం.హెచ్.ఓ రాజారెడ్డి,ఎంహెచ్ఓరాజేష్,ఉప కమిషనర్ సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం అధికారులను నిర్బంధించిన రైతులు

### పోలీసుల జోక్యంతో రైతుల ఆందోళన విరమణ

**ప్రజాపక్షం/ సిద్దిపేట :** సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం అల్వాల గ్రామంలో యూరియా లభించకపోవటంతో అన్నదాతలు ఆందోళన బాట పట్టారు. యూరియా కోసం తెల్లవారు జామునుండి బారులు తీరిన రైతులు గంటల కొద్ది వేచి చూసిన యూరియా దొరకగా పోవటంతో వ్యవసాయ అధికారులను రైతు వేదికలో ఉంచి తాళం వేయటంతో ఉద్రిక్తతగా దారితీసింది. యూరియూ వస్తుందని తెలియటంతో తెల్లవారుజామున 4గంటల నుండి చెప్యాల క్రాస్ రోడ్డు ఆగ్రోస్ సేవా కేంద్రానికి చుట్టు ప్రక్కల గ్రామానికి చెందిన పాస్‌పుస్తకాలతో బారులు తీరారు. నాలుగైదు గంటలు వేచిచూసిన ఒక్క బస్తా కూడ యూరియా లభించకపోవటంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేసి ఆందోళన చేపట్టారు. మిరుదొడ్డి ఎస్ఐ సమత ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు మధ్య యూరియా పంపిణీ చేశారు. పోలీసులకు రైతుల మధ్య కొద్ది వాగ్వివాదం నెలకొంది. దీంతో రైతువేదిక వద్ద టోకన్లు ఇస్తున్న అధికారులను రైతులు బంధించారు. ఉదయం నుండి క్యూలైన్లో నిలబడి తిప్పలు పడుతుంటే ఒక్కోక్కరికి ఒక్క బస్తా యూరియా మాత్రమే ఇస్తున్నారని, మధ్యం మాత్రం గ్రామాల్లో ఏరులై పారుతుందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు. క్యూలైన్‌లో జిరాక్స్ పాస్‌పుస్తకాలపై ఖాళీ సిసాలు ఉంచి నిరసన వ్యక్తం చేశారు. పోలీసులు జోక్యం చేసుకొని రైతులను సముదాయించే ప్రయత్యం చేశారు. అధికారులను రైతు వేదిక నుండి విముక్తి కల్పించారు. ఆనంతరం రైతులు మాట్లాడుతూ పాలకులకు మద్యం మీద శ్రద్ధ యూరియాపై లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కై రైతులను ఇబ్బందులను గురిచేస్తున్నారున్నారు. రైతుల సమస్యలను ఎవ్వరు పట్టించుకోవటం లేదని విమర్శించారు. శనివారం 50 టన్నుల యూరియా లోడ్ రాగ సుమారు వెయ్యి మందికి పంపిణీ చేసినట్లు వ్యవసాయాధికారులు తెలిపారు.

## ఇద్దరు ,అంతకన్నా ఎక్కువ మంది కలిసి చేసే ఆస్థి సంబంధిత నేరాలను గ్యాంగ్ కేసులుగా గుర్తింపు

**ప్రజాపక్షం/ సంగారెడ్డి:**ఇద్దరు ,అంతకన్నా ఎక్కువ మంది కలిసి చేసే ఆస్థి పంబందిత నేరాలను గ్యాంగ్ కేసులుగా గుర్తింపు , గత 10 సంవత్సరాలుగా గ్యాంగ్ నేరాలను గుర్తించి అట్టి వ్యక్తులపై గ్యాంగ్ కేసులు నమోదు చేయాలని జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్ అధికారులు ఆదేశించారు. ఎస్పీ మాట్లాడుతూ ఈ గ్యాంగ్ కేసులు నమోదు చేయడానికి ముఖ్య ఉద్దేశ్యం అలవాటు పడిన నేరస్తులు ఇద్దరు లేదా అంతకన్నా ఎక్కువ మంది వ్యక్తులు కలిసి గ్యాంగ్ గా ఏర్పడి వివిధ రకాల ఆస్థి సంబందిత నేరాలకు పాల్పడుతున్నారని వీరి నుండి సమాజాన్ని రక్షించాలని భవిష్యత్తులో తిరిగి ఇలాంటి నేరాలు చేయకుండా నివారించడమే ఈ గ్యాంగ్ కేసుల ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. నూతన చట్టాలను అనుసరిస్తూ తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్ ఆదేశానుసారం గడిచిన 10 సంవత్సరాలలో ఇద్దరు అంతకన్నా ఎక్కువ మంది వ్యక్తులు కనీసం రెండు నేరాలలో పాల్గొన్నట్లయితే వారిపై కేసును నమోదు చేయాలని జిల్లా ఎస్పీ అధికారులకు సూచించారు. ఈ గ్యాంగ్ కేసులు నాన్ బెయిలబుల్ న్యాయస్థానం ముందు నిందితులకు 7 సంవత్సరాల వరకు కఠిన కారాగార శిక్ష జరమానా కూడా విదించడం జరుగుతుందన్నారు.

## ఇవిఎం గోదాంలను పరిశీలించిన జిల్లా కలెక్టర్




**ప్రజాపక్షం/ సిద్దిపేట :** సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి సమీకృత కలెక్టరేట్ సమీపంలోని ఈవిఎం గోదాంలను శనివారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. నెలవారి పరిశీలనలో భాగంగా గోదాం చుట్టు కలియతిరిగారు. లాగ్‌బుక్ చెక్ చేసి విజిటర్స్ రిజిస్టర్‌లో సంతకం చేశారు.ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం చుట్టు సిసి కెమెరాల పనితీరు, పోలీసు అధికారుల 24 గంటల గట్టిబందోబస్తు ఏర్పాటు అలాగే రెవెన్యూ అధికారుల తరుచు గోదాం పరిసర ప్రాంతాలను పర్యావేక్షణ చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట ఎఓ తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్‌ను వణికిస్తున్న డెంగీ

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండలంలో డెంగ్యూ వ్యాధి విజృంస్తుంది. మూడు రోజుల వ్యవధిలో ఇద్ధరు మృతి చెందడంతో గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని తిమ్మాపూర్‌లో డెంగీ విషజ్వరాలతో పలువురు ఆసుపత్రిలో చేరి చికిత్సా పొందుతుండగా, రెండు రోజుల క్రితం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కొంతం మహేశ్(32) డెంగీతో మృతి చెందారు. ఇదే క్రమంలో గ్రామానికి చెందిన నాయిని శ్రవన్‌కుమార్ (15) నగరంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్సా పొందుతూ శనివారం మృతి చెందారు.

## విద్యార్థులకు తప్పని తిప్పలు

**ప్రజాపక్షం/గుమ్మడిదల :** గుమ్మడిదల మున్సిపల్ పరిదిలోని బొంతపల్లి అంబేద్కర్ విగ్రహం ముందు నుండి శనివారం మరుగునీరు కాలువ నుండి ప్రదాన రహదారిపై పారుతున్నప్పటికి పత్రికలలో పలుమార్లు ప్రచురించిన సమస్య పరిష్కార దిశగా మున్సిపల్ కమీషనర్ ధశరథ్ చర్యలు తీసుకోకపోవడం పట్ల గ్రామ ప్రజలు విద్యార్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మురుగు నీరులో నుండి కాలినడకన పాఠశాలకు వెళ్లే విద్యర్థులు పదాచార్యులు పాలకులు మొద్దు నిదురాను వదిలి గ్రామాల సమస్యల పరిష్కారం పై దృష్టి సారించాలన్నారు. వెంటనే ఇట్టి సమస్యను సిబ్బందితో పరిష్కరించకపోతే మాజీ ప్రజా ప్రతినిధులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లామన్నారు.

## సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కళా ప్రదర్శన

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** హైధరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శనివారం తెలంగాణ రాష్ట్ర బాష సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో సహోదయ ఫౌండేషన్ సహకారంతో కోవిద ఆర్ట్ అండ్ కల్చర్ అకాడమీ తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం సంయుక్తంగా నిర్వహించిన జానపద జన జాతర కార్యక్రమానికి జిల్లాలోని ఓబుల్ కేశపురం వాసులు పగిడిపల్లి సుధాకర్, పంబాల కళాబృందం పాల్గొని కళా ప్రదర్శన ప్రదర్శించడం జరిగింది. ఈ బృందాన్ని బాషా సాంస్కృతిక శాఖ వారు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుచన సుప్రీం, గోవర్ధన్, మనోహర్, సామి, రాజశేఖర్, ఎల్లేష్, ప్రసాద్, సురేందర్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తే

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తే కఠిన చర్యలు తప్పవని జనగామ సిఐ దామోదర్‌రెడ్డి అన్నారు. శనివారం సిఐ మాట్లాడుతూ బొమ్మకూర్ డ్యామ్ నుండి పెద్ద కాలువకు ఇరుపక్కల ఉన్న గ్రామాల రైతులకు ఆయన పలు సూచనలు చేశారు. ఈ కాలువను తెంపడం కానీ, ప్రభుత్వానికి సంబంధించిన ఆస్తులను ధ్వంసం చేయడం గానీ చేస్తే చట్టరీత్యా నేరమన్నారు. కావున ఎవరైనా ఇలాంటి పనులకు పాల్పడినా ఇలాంటి పనులను చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. కావున రైతులు, యువకులు ఎవరైనా ఇలాంటి పనులకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. కావున ఎవరు ఇలాంటి పనులకు పాల్పడొద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజన్ బాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతిపాదనను రాజకీయ కోణంలో చూడొద్దు

**ప్రజాపక్షం/నెక్కొండ :** నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి నా ప్రతిపాదనను రాజకీయ కోణంలో కాకుండా నెక్కొండను అభివృద్ధి చేసే విషయంలో నా సలహాలు సూచనలు పరిగణనలోకి తీసుకోవాలని, విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్ అన్నారు. ఆయన మాట్లాడుతూ నెక్కొండ పట్టణం తో పాటు శివారు గ్రామాలను కలిపితే కేసముద్రం మండలం కన్నా ఎక్కువగా జనాభా ఉన్నారని పంచాయతీ రాజ్ యాక్ట్ లో మున్సిపాలిటీ ఏర్పడడం కోసం ఇంతమంది ఉండాలని ఎక్కడ లేదని మనకన్నా తక్కువ ఉన్న కేసముద్రం మండలం మున్సిపాలిటీగా ఏర్పాటుకు అన్ని పూర్తి అవుతున్నాయని, మన మండలాన్ని కూడా మున్సిపాలిటీగా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అర్హత కూడా మనకే ఉందని, మీరు ఎక్కడికి రమ్మంటే అక్కడికి మా శ్రేణులతో వస్తానని ఈ



విషయంలో రాజకీయాలు పక్కనపెట్టి మీకు మా వంతు సహకారం అందిస్తామని మా వాదనను రాజకీయ కోణంలో కాకుండా నెక్కొండ అభివృద్ధి ఆకాంక్షించేలా మీరు ఆలోచించి చూడాలని ఆయన అన్నారు. ఇప్పటికే కేసముద్రంలో పాలిటెక్నిక్ ఇంజనీరింగ్ కళాశాలలతో పాటు ప్రభుత్వం నుండి వచ్చే అన్ని వసతులు కల్పిస్తున్న ప్రభుత్వం అన్ని అర్హతలు ఉన్న నెక్కొండ ను నిర్లక్ష్యం చేయడం తగదని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారు మాజీ శాసనసభ్యులు వేం నరేందర్ రెడ్డి తన మండలమైన కేసముద్రం ని నియోజకవర్గ డీలిమిటేషన్లో కేసముద్రంలో నియోజకవర్గ ఏర్పాటుకు ఇప్పటినుండే పావులు కదుపుతున్నట్లు ప్రచారం జరుగుతుందని, అలా జరిగితే నెక్కొండ కు అన్యాయం అవుతుందని నియోజకవర్గం ఏదైనా పర్వాలేదు కానీ మాకు మున్సిపాలిటీ చేయాలని ఆయన అన్నారు. ఇప్పుడు నెక్కొండ మున్సిపాలిటీ కాకపోతే భవిష్యత్తులో ఇక ఏర్పడదని, మీరు ప్రత్యేకమైన దృష్టి సరించి మన మండల ప్రజల ఆకాంక్షను తీరుస్తారని ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వద్దె సురేష్, బల్ల వెంకన్న, మల్లిక్ తదితరులు పాల్గొన్నారు.

## భవిత స్కూల్‌ను సందర్శించిన అదనపు కలెక్టర్



**ప్రజాపక్షం/జనగామ :** జనగామ జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ శనివారం జనగామ పట్టణంలోని సిద్దిపేట రోడ్డులో గల భవిత స్కూల్‌ను విద్యాశాఖ అధికారులతో కలిసి సందర్శించారు. పాఠశాలకు 2లక్షల రూపాయలతో ఆట వస్తువులు అందించగా వాటిని స్వయంగా పరిశీలించారు. అనంతరం పాఠశాలలో చేపడుతున్న ప్లాట్‌ఫామ్, సివిల్ వర్క్స్‌ను పరిశీలించి నాణ్యతలో చేపట్టాలని ఆదేశించారు. ప్రత్యేక వసతులు గల పాఠశాలలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు ఉండరాదని, సంబందిత అధికారులు అన్ని విధాలుగా ఏర్పాట్లు చేయాలన్నారు. అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ వెంట విద్యాశాఖ అధికారులు శ్రీనివాస్, ఏడి మూర్తి, సిఎంఓ నాగరాజు, జనగామ ఎంఈఓ శంకర్‌రెడ్డి యాదవరెడ్డి ఆపల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** ఇటీవల అనారోగ్యంతో హైదరాబాద్ లోని ఒమేగా క్యాన్సర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ ఎంపిటిసి కొయ్యల శంకరయ్య ను గురువారం కాంగ్రెస్ నాయకుడు కట్కం అశోక్ పరామర్శించి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసారు.అనంతరం వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ మండల అధ్యక్షుడు పోలు మొండయ్య,మండల అధికార ప్రతినిధి బుర్రి శివరాజ్ ,తదితరులు పాల్గొన్నారు.

## బాల్య స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం



**ప్రజాపక్షం/ఖానాపూర్ :** మండలంలోని అశోక్‌నగర్ గ్రామానికి చెందిన ఎల్లి సారయ్య గౌడ్ అనారోగ్యంతో మృతి చెందగా 2001–22 బ్యాచ్‌కు చెందిన తన తోటి బాల్య మిత్రులు మృతుడి కుటుంబానికి అండగా నిలిచి రూ.10వేల ఆర్థికసాయాన్ని బాధిత కుటుంబానికి అందచేసి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బుర్ర రమేష్, బసనబోయిన సోమన్న, చిలుకల కుమార్, సుంకరబోయిన మల్లేష్, గోవింద్ రాంబాబు, బొడ్డుపెల్లి రవి, మృతుడి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా బాదం ప్రవీణ్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ములుగు :** ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జిల్లా కేంద్రంలో జరిగాయి. ఈ సందర్భంగా మంత్రి సీతక్క బాదం ప్రవీణ్‌కు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, బ్లాక్ కాంగ్రెస్ ములుగు జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి భగవాన్ రెడ్డిలు పాల్గొన్నారు.

## నరసింహుని సన్నిధిలో మాజీ డిజిపి దంపతులు

**ప్రజాపక్షం/మంగపేట :** మండలంలో మల్లూరు హేమచల కొండల్లో స్వయంబుగా వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీనృసింహ స్వామి చెంచు లక్ష్మి ఆదిలక్ష్మి దైత అమ్మవార్లను చింతామణి లపాతాన్ని తెలంగాణ మాజీ డీజీపీ గోపినాథ్ రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. ముందుగా అలయ సాంప్రదాయ ప్రకారం అలయ అర్చకులు ఈశ్వర్ చంద్ శర్మ అలయ ఈఓ రెవెల్లి మహేష్ దేవస్థానం మాజీ ఉత్సవ కమిటీ చైర్మన్ యర్రాంగాని సురేష్ స్వాగతం పలికారు తరువాత గర్భలయంలో స్వామి వారికి వారి పేరు మీద అర్చన చేసి స్వామి వారి విశిష్టత గుడి పురాణం చింతామణి జలపాతం మహిమలు వివరించి శేష వస్త్రలు తీర్థప్రసాదాలు మాజీ డిజీపి దంపతులకు



అందచేసారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి అలయ అర్చకులు మంగపేట ఏటూరి నాగారం ఎస్ఐ లు పోలిస్ సిబ్బంది అలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలి

**ప్రజాపక్షం/రాయపర్తి :** మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని పర్యావరణ ఉద్యమకారులు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు రావుల భాస్కర్ రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మట్టి గణపతులను పూజించాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి నుంచి తీసిన మట్టిని మళ్లీ ప్రకృతిలోనే కలిపేటట్టుగా మట్టి వినాయకులనే పూజించాలని కోరారు. సహజ సిద్ధమైన రంగులనే వాడాలని నేల నీరు కలుష్యం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరునిదని అన్నారు. భవిష్యత్తు తరాలకు అందమైన పర్యావరణాన్ని ప్రకృతిని అందించాల్సిన అవసరం ఉందని అన్నారు. కృత్రిమ రంగుల వినాయక విగ్రహాలను చెరువులలో నిమజ్జనం చేయడం ద్వారా విషపూరితమైన రసాయనిక పదార్థాలు చెరువు నీటిలోని జీవరాసులకు, పశువులకు సాగు నీరు త్రాగునీరు కలుషితం అవుతున్నాయని, ఇది పర్యావరణానికి పెనుముప్పుగా మారుతుందని అన్నారు.

రసాయనిక విషపూరిత ములు క్రోమియం, కార్మియం, మెగ్నీషియం నైట్రేట్లు, సల్ఫేట్లు, క్లోరైడ్స్ కార్బన్ సమ్మేళనాలు చెరువులోని చేపలను ఆ నీరు తాగిన పశువుల పాలను విషపూరితంగా మారుస్తాయని అవి తిరిగి మనిషి శరీరానికే చేరుతాయని విద్యార్థులకు అవగాహన కల్పించారు. విగ్రహాలను పూజించే క్రమంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వెన్నంపల్లి శ్రీనివాస్, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు సునీత, సీనియర్ ఉపాధ్యాయులు ఉప్పలయ్య, రోజా రాణి, గాదె ప్రవీణ్ రెడ్డి,దేవేందర్, వీరభద్ర శర్మ, కోలా దేవేందర్, అల్లూరి సురేందర్, శ్రీనివాస్, స్వామి, నర్సింహా, ఉమాదేవి, శోభ, అరుణ, విక్రమ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలకు మౌలిక వసతులు

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** పాఠశాలలకు మౌలిక వసతులు కల్పిస్తామని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్‌కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని ఖిలాషాపురం గ్రామంలో జెడ్పీ హైస్కూల్‌లో సంబంధిత విద్యాశాఖ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఆయన పర్యవేక్షించారు. పాఠశాలలో త్రాగునీటి కొరకు బోరు మరమ్మత్తులు చేపట్టాలని, అవసరమైతే కొత్త బోరు ఏర్పాటుచేయాలన్నారు. పాఠశాల ఆవరణను చదును చేసి విద్యార్థుల క్రీడలకు ఉపయోగించుకునే విధంగా తయారుచేయాలన్నారు. తదనంతరం రఘునాథపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలలో భాగంగా సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను ఆయన పరిశీలించారు. అవుట్ పేషంట్ వార్డును సందర్శించి సీజనల్ వ్యాధుల పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు. ఆసుపత్రి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ తనిఖీలలో అదనపు కలెక్టర్ వెంట ఏఎంవో శ్రీనివాస్, ఏడి మూర్తి, సీఎంవో నాగరాజు, ఎంపీడీవో జి శ్రీనివాసులు, మండల విద్యాశాఖ అధికారి రఘునందనరెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ స్రవంతి, హెచ్ఎంలు భారతి రవీందర్, యాదవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆటో ట్రాలీ డ్రైవర్స్‌కు మోటార్ వాహనాల చట్టాన్ని రద్దు చేయాలి

**ప్రజాపక్షం/ఖిలావరంగల్ :** తెలంగాణ ఆటో ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ ఏఐసిటియు ఆధ్వర్యంలో రాష్ట్ర ట్రాన్స్‌పోర్ట్ రంగం నాయకుడు ఎండి.మహబూబ్ పాషా నాయకత్వన వరంగల్ చార్బౌలి నోబుల్ ఫంక్షన్ హాల్లో ఎండి.మదర్, ఎంఎ. సలాం అధ్యక్షతన ఉమ్మడి వరంగల్ జిల్లా మొదటి మహాసభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసిటియు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామ స్వామి జిల్లా అధ్యక్షులు సుంచు జగదీశ్వర్ రాష్ట్ర




గౌరవ అధ్యక్షులు నర్ర ప్రతాప్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పెద్దాపురం రమేష్, ఏఐసిటియు జిల్లా ఉపాధ్యక్షులు మాలోత్ సాగర్ గార్లు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 25 లక్షల వరకు రవాణా రంగంలో ప్రధానంగా ఆటో ట్రాలీ టాక్సీ గూడ్స్ స్కూల్ బస్సులు వంటి వాటిలలో కార్మికులు పనిచేస్తున్నారు వీరంతా ఉన్నత చదువులు చదువుకొని పీజీలు డిగ్రీలు చేసి ఉద్యోగం లేక జీవనోపాధి కోసం స్వయం ఉపాధి వెతుక్కొని జీవనం కొనసాగిస్తున్నారు అలాగే వరంగల్ ఉమ్మడి 40 వేల మంది ఆటో కార్మికులు ఆటోలు నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. రవాణా రంగాన్ని పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేయడం కోసం బిజెపి ప్రభుత్వం ప్రయత్నం కొనసాగుతుందని అన్నారు. ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును వర్తింపజేయాలని తక్షణమే నాలుగు లేబర్ కోడ్స్ ఎత్తివేయాలని మహాలక్ష్మి స్కీం ద్వారా నష్టపోతున్న ఆటో డ్రైవర్లకు నెలకు 4500 రూపాయలు పెన్షన్ సౌకర్యాలని ప్రమాద బీమా సౌకర్యం 10 లక్షల రూపాయలు కల్పించాలని ఈఎస్ఐపిఎఫ్ సౌకర్యాలు కూడా రవాణా కార్మికులకు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభ అనంతరం 33 మంది తోని నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా md మదర్ ఉపాధ్యక్షులు సూరి డి రమేష్ లతీఫ్ బాబు సంపత్ రహమతుల్లా ప్రధాన కార్యదర్శిగా తాటి కాయల రత్నం సహాయ కార్యదర్శులు దస్తగిరి యాకయ్య రాము ముస్తఫా పాషా బిక్షపతి గార్లను ఎన్నుకోవడం జరిగింది.

ఎంజీఎం పోచం మైదాన్, లేబర్ కాలనీ, రైల్వే స్టేషన్, డి మార్ట్, వర్ధన్నపేట నర్సంపేట, కరీమాబాద్, రంగసాయిపేట, సంగెం గీసుకొండ హనుమకొండ ధర్మసాగర్, హసన్పర్తి తదితర ప్రాంతాల నుండి 200 మంది ఆటో కార్మికులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఏఐసిటియు జిల్లా నాయకులు ఎగ్గని మల్లికార్జున్, మాలి ప్రభాకర్, రాజు, నాగరాజు, వహీదు, కొత్తపెల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలి

కుడా మాజీ చైర్మన్ ఎస్.సుందర్ రాజ్
ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఫీజు దీక్ష, దీక్షను అడ్డుకున్న పోలీసులు




**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని కూడా మాజీ చైర్మన్, మాస్టర్ జి విద్యాసంస్థల అధినేత ఎస్. సుందర్ రాజ్ అన్నారు శనివారం ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్‌లో ఉన్న టువంటి బకాయిలను వెంటనే విడుదల చేయాలని హను మకొండలో ఫీజు దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సుందర్ రాజ్ హాజరై దీక్ష చేస్తున్న ఎస్ఎ ఫ్ఐ నాయకులకు పూలమాలలు వేసి వారికి మద్దతు తెలి పారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రె స్ ప్రభుత్వం విద్యార్థులకు స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్ మెంట్‌ను విడుదల చేయకుండా విద్యార్థులను గోస పెడు తుందని అన్నారు. వెంటనే పెండింగ్‌లో ఉన్నటువంటి బకా యిలను విడుదల చేయాలన్నారు. పెండింగ్ బకాయిలు విడుదల చేయకుంటే తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులను అందరిని కలుపుకొని ఎమ్మెల్యే, ఎంపిల, మంత్రుల ఇండ్ల ను ముట్టడిస్తామన్నారు. తాను కూడా విద్యార్థుల పక్షాన ఉండి పోరాడతానని ఈ సందర్భంగా తెలిపారు. అలాగే ఈ కార్యక్రమానికి హాజరైన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామెర కిరణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో 8158 కోట్ల స్కాల ర్షిప్స్ ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఉన్నాయ న్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పట్టించు కోవడం లేదన్నారు. విద్యార్థులు అనేకమైన సమస్యలతో రాష్ట్రంలో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అలాగే ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యద ర్శులు స్టాలిన్, మంద శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారని, రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్స రాలు దగ్గరికి వస్తున్న కూడా ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, జిల్లా సహాయ కార్య దర్శి బి రెడ్డి జస్వంత్, జిల్లా కమిటీ సభ్యులు మడికొండ ప్రశాంత్, బొచ్చు ఈశ్వర్, ఎండి ఇస్మాయిల్, పవన్ కుమార్, రాకేష్ రెడ్డి, అరుణ్ కుమార్, ప్రదీప్ కృష్ణ, సందీప్, రాజకుమార్, రాహుల్, సాయి, విద్యార్థులు తదిత రులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం




**ప్రజాపక్షం/నర్సంపేట :** నర్సంపేట మండలంలోని లక్నే పల్లిలోని బాలాజీ టెక్నోస్కూల్‌లో రెండవ జాతీయ అంత రిక్ష దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ భారతదేశం తన రెండవ జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని చంద్రయాన్ 3 నేటికి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా జరుపుకుంటున్నామ న్నారు. ఆర్యభట్ట నుండి గగన్‌యాన్ వరకు ప్రాచీన జ్ఞానం నుండి అనంత అవకాశాల వరకు అనే ఇతి వృత్తంతో జరు పుకునే అంతరిక్ష రంగంలో భారత్ తిరుగులేని విజయా లతో అమెరికా, చైనా, రష్యా, జపాన్ వంటి దేశాలకు సాధ్యం కాని విధంగా అనేక విజయాలను నమోదు చేసిం దని, చంద్రయాన్ 1 ,2 ,3 ప్రయోగాలే కాకుండా చంద్ర యాన్ 4 ప్రయోగానికి సన్నద్ధం అవుతుందని, 2035 నాటికి సొంతంగా స్పేస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని పట్టుద లతో ఉందని గుర్తు చేశారు. ఎన్‌సిసి పదవ బెటాలియన్ సూచనల మేరకు సోషల్ సర్వీస్ అండ్ కమ్యూనిటీ డెవల ప్మెంట్‌లో భాగంగా థర్డ్ ఆఫీసర్ ఎం.డి రియాజుద్దీన్ ఆధ్వ ర్యంలో కూడా జాతీయ అంతరిక్ష దినోత్సవం నిర్వహిం చడం జరిగింది. విద్యార్థులు అంతరిక్షం సంబంధించిన చార్టులు ప్రదర్శించారు. క్విజ్ పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, విజయ్, గౌతమ్, పూర్ణిమ, రాజ్ కుమార్, రమ్య, కృష్ణవేణి, హేమలత, నర సింహారెడ్డి, అనిత, విశాల, పాల్గొన్నారు.

# పడకేసిన పారిశుద్ధ్యం

నర్సంపేట పట్టణంలో అస్తవ్యస్తంగా మారిన డ్రైనేజీ వ్యవస్థ



**ప్రజాపక్షం/నర్సంపేట :** నర్సంపేట పట్టణంలో అస్తవ్య స్తంగా డ్రైనేజీ వ్యవస్థ మారిందని, రోడ్లపైనే నీరు నిలిచి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికి కనీసం పాల కులకు, అధికారులకు కనబడడం లేదా అని బిజెపి పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్ విమర్శించారు. నర్సంపేట మున్సిపాలిటీ కమిషనర్ కాటం భాస్కర్‌కు నర్సంపేట పట్ట ణంలోని పలు వార్డులలో ఉన్న సమస్యలపై వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలో పలు వార్డులలో మిషన్ భగీరథ ద్వారా చేసినటువంటి సగం సగం పనులు ద్వారా డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందని, అభివృద్ధి పేరు తో డ్రైనేజీ వ్యవస్థ మంచిగా ఉన్న దగ్గరనే దానిని కూలగొట్టి కొత్త డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం చేయడం జరిగింది కానీ కొన్ని ముఖ్యమైన కూడలిలో చిన్నపాటి వర్షానికే డ్రైనేజీ లో నీళ్లు, చెత్తాచెదారం పేరుకపోయిన నీళ్లు మొత్తం రోడ్ల పైకి రావడం జరుగుతుందన్నారు. దీంతో ప్రజలకు, బాట సారులకు చాలా ఇబ్బందిగా మారిందని, ఆప్రాంతాలలో వెంటనే డ్రైనేజీ వ్యవస్థ నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ వర్షాకాల సమయంలో సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉన్నందున పట్టణంలోని చాలా ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులు మొత్తం అస్తవ్యస్తంగా మారిందన్నారు. అందుకు గాను కమిషనర్ ప్రత్యేక దృష్టి పెట్టి ఈ పారిశుద్ధ్య పనులు సక్రమంగా చేయించి, బ్లీచింగ్, ఫాగింగ్ చేయించాల న్నారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం జిల్లా ప్రధాన కార్య దర్శి అచ్చదయాకర్, బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్ల రామచందర్, సీనియర్ నాయకులు మల్యాల సాంబ మూర్తి, నర్సంపేట పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి కంది కొండ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కందగట్ల నాగరాజు, ఠాకూ ర్ విజయ్ సింగ్, కాసుల నాగేంద్రబాబు, యువ మోర్చా జిల్లా కార్యదర్శి చిలువేరు అన్వేష్, యువ మోర్చా పట్టణ అధ్యక్షులు తప్పెట్ల సతీష్, చేను నరేష్, ముత్యాల శ్రీనివాస్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పురుగుల నివారణకు లింగాకర్షణ బుట్టలు



**ప్రజాపక్షం/జఫర్‌గఢ్:** పత్తి పంటలో గులాబిరంగు పురుగుల నివారణకు, పంట నష్ట పరిమితి శాతాన్ని గుర్తించడా నికి లింగాకర్షణ బుట్టలు ఎంతో ఉపయో గపడుతాయని గుండాల ఎల్లిసి ప్రతినిధి అఖిలేష్, జీఎల్‌వో ఆఫీసర్ రీచామారి సంస్థ పీయూ మేనేజర్ వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని తీగారం గ్రామం లో రైతులకు పత్తి పంటలో గులాబి రంగు పురుగు నివారణ, నష్ట పరిమితి శాతాన్ని గుర్తించడానికి లూయిస్ డ్రెఫస్ కంపెనీ ఆధ్వర్యంలో మోడర్న్ ఆర్కిటెక్స్ ఫర్ రూరల్ ఇండియా వారు సంయుక్తంగా నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ పత్తి పంటలో గులాబి రంగు పురుగులు అరికట్టడానికి రసాయనాలు వాడకుండా ఒక ఎకరానికి 8 నుంచి 10 లింగాకర్షణ బుట్టలు ఏర్పా టు చేసుకోవాలని రైతులకు సూచించారు. లి ఈ కార్యక్రమంలో ఎల్లిసి ప్రతినిధి అఖి లేష్, మారి సంస్థ పీయూ మేనేజర్ చక్రపు వెంకటేశ్వర్లు, జీఎల్‌వో ఆఫీసర్ రీచా, గ్రామ రైతులు, సంస్థ ప్రతినిధులు, తదిత రులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు క్రీడల్లో భాగస్వాములు కావాలి



**ప్రజాపక్షం/జనగామ :** ప్రతి ఒక్కరు క్రీడల్లో భాగస్వాములు కావాలని, గ్రామీణ ప్రాంతాల యువతకు, మహిళ లకు క్రీడల పట్ల ఆసక్తి పెంచాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ అన్నారు. శని వారం జనగామలోని ధర్మకంచె మినీ స్టేడి యంలో ఈషా ఫౌండేషన్ నిర్వయించిన 17వ గ్రామోత్సవానికి కలెక్టర్ ముఖ్యఅతి థిగా హాజరై ప్రారంభించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ క్రీడల్ని ప్రోత్సహించేందుకే గ్రామోత్సవం నిర్వయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి బి వెంకట్‌రెడ్డి, ఇంటర్నేషనల్ పారా త్రోబాల్ ప్లేయర్ కృష్ణవేణి, ఈషా ఫౌండేషన్ స్వామి, వ్యాయామ ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

**మట్టి గణపతి విగ్రహాలను పూజించాలి**

పర్యావరణ కాలుష్య రహిత సమాజం కొరకు మట్టి గణపతి విగ్రహాలను పూజిం చాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ కోరారు. శనివారం కలెక్టర్ ఒక ప్రకటన చేస్తూ మట్టి వినాయకుల్ని ప్రతిష్టించడం వలన పర్యావరణ కాలుష్యం కాకుండా ఉంటుందన్నారు. బిసి సంక్షేమ శాఖ అధికారులు మట్టి గణపతులను తయారు చేసే కుమ్మరి, శాలివాహన కులముల వారికి తగిన ప్రోత్సాహం, ఆర్థిక తోడ్పాటు అందించాలన్నారు.

## హామీలను అమలు చేయాలి



బిఆర్‌టియూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు

**ప్రజాపక్షం/నర్సంపేట:** ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరిం చాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఆశ లకు నెలకు రూ.18వేల రూపాయల కనీస వేతనం అమలు చేయా లని బిఆర్‌టియూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, ఆశాల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె.లలిత డిమాండ్ చేశారు. ఈనెల 25న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. నర్సంపేట ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ పిపి యూనిట్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఆశాలకి జాబ్ చార్ట్ లో ఉన్న పనులు కాకుండా పారితోషికం లేని పనులను చేపి స్తున్నారని, సబ్ సెంటర్ డ్యూటీలు చేయాలని ఆశలను ఒత్తిడి చేస్తు న్నారని, సర్వేల పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆశాలకు నెలనెల పారితోషకాలు రాకపోవడం వల్ల అనేక ఇబ్బందులు గుర వుతున్నారన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఈనెల 25న ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమంలో ఆశ వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంధ్య, జమున, రమ, భారతి, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ జాతీయ పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** శ్రీ విరాట్ విశ్వకర్మ విజ్ఞాన ఆధ్యా త్మిక ధార్మిక కళా పరిషత్ జాతీయ సాహితీ సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ, తెలుగు ఇండియన్ కల్చరల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సంయుక్త ఆధ్వర్యంలో సెప్టెంబర్‌లో నిర్వహించే శ్రీ విరాట్ విశ్వ కర్మ యజ్ఞ మహోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ రంగాలలో కృషి చేసిన వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని కార్యక్రమ నిర్వహణ కమిటీ సలహాదారులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, చైర్మన్ పోలోజు రాజ్ కుమార్, గౌరవ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి, సలహాదారులు డాక్టర్ వలబోజు మోహన్ రావు, తుమ్మనపల్లి పూర్ణచందర్, కో చైర్మన్ అద్దంకి నాగరాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 5 వరకు దరఖాస్తు చేసుకోవ చ్చన్నారు. పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం సెప్టెంబర్ 21న హుస్నాబాద్ పట్టణంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. పూర్తి వివ రాలకు 9640771008 నెంబర్‌లో సంప్రదించలన్నారు.

## పర్యావరణ హితం నా అభిమతం

**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** నవరాత్రులలో ప్రతిష్ఠించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినాయక విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేయడం ద్వారా అందులో ఉండే విషపూరిత రసాయనాలు నీటి కాలుష్యాన్ని కలిగించి అందులో మానకు మేలు చేసే, బ్యాక్టీరియా, ఎన్జోజలచ రాల మనుగడకు ప్రమాదకరంగా మారుతుందని సామాజికవేత్త, పర్యావరణ ప్రేమికులు నిమ్మల శ్రీనివాస్ అన్నారు. మనం చేసే ఈ తప్పిదాల వల్ల రానున్న మన పిల్లల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారు తుందని ఆయన తెలిపారు. వార్తాపత్రికలు ప్రత్యేక చొరవ తీసుకొని మట్టి విగ్రహాల పట్ల విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## కొత్త రేషన్ కార్డుల పంపిణీ



**ప్రజాపక్షం/ నర్సంపేట :** కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ పాలనలో, నర్సంపేట నియోజక వర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి చొరవతో నర్సంపేట పట్టణానికి చెందిన 23, 24, వార్డుల్లో నూతనంగా మంజూరైన నూతన రేషన్ కార్డులను లబ్దిదారులకు శనివారం నర్సంపేట పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసి డెంట్ మాదాసి రవికుమార్ అందించారు. ఈ కార్యక్రమంలో 23వ వార్డు అధ్యక్షులు పెద్దపల్లి శ్రీనివాస్, 24వ వార్డు కోల చరణ్ రాజ్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, వార్డు ఆఫీసర్లు మౌనిక, తరుణ్, మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నాగెల్లి సారంగం గౌడ్, వార్డు మహిళా కాంగ్రెస్ అధ్యక్షు రాలు జానకమ్మ, సరోజన, మోహన్, బైరగోని రవి, మొగిలిచర్ల రాజు పాల్గొన్నారు.

# సురవరం మృతి సిపిఐకి తీరని లోటు





## సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి

## సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో సురవరంకు నివాళులు

**ప్రజాపక్షం/హనుమకొండ/హనుమకొండ టౌన్:** దేశ రాజకీయాలలో క్రియాశీల పాత్ర పోషించి జాతీయ విప్లవోద్యమ నేతగా, మార్క్సిస్టు మేధావిగా ప్రపంచ కార్మిక నేతగా, విప్లవ పోరాటాలని మలుపు తిప్పిన సిపిఐ సీనియర్ నాయకులు, సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు అమర జీవి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి చివరి వరకు నమ్మిన సిద్ధాంతం కోసం అవిశ్రాంత పోరాటం చేస్తూ తుది శ్వాస విడిచే వరకు నిలబడ్డ మహోన్నత వ్యక్తి అని, వారి మరణం వామపక్ష ఉద్యమానికి, పార్టీకి తీరని లోటని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి అన్నారు. శనివారం బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో సురవరం మృతికి సంతాపంగా సిపిఐ పార్టీ జిల్లా సమితి ఆధ్వర్యంలో సురవరం సుధాకర్ రెడ్డికి అరుణాంజలి శ్రద్ధాంజలి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సిరబోయిన కరుణాకర్, మండ సదాలక్ష్మి , జిల్లా కార్య వర్గ సభ్యులు నాయకులు ఎన్ ఎ స్టాలిన్, బత్తిని సదానందం, ఎదునూరి వెంకట్రాజం, నాయకులు వేల్పుల సారంగపాణి, గుంటి రాజేందర్, పూజారి అమ్మతయ్య, కట్కూరి కృష్ణ, మామునూరి దామోదర్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ సీనియర్ నాయకులు, సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సిరబోయిన కరుణాకర్ అన్నారు. సురవరం మృతికి సంతాపంగా స్థానిక హనుమాన్ నగర్ డబ్బాల్ వద్ద శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యురాలు మండ సదాలక్ష్మి , జిల్లా కార్యవర్గ సభ్యులు నాయకులు ఎన్ ఎ స్టాలిన్, యేశబోయిన శ్రీనివాస్, మండల నాయకులు శ్రీలత, గుంటి రాజేందర్, పూజారి అమృతయ్య, రాజేశ్వరి, కట్కూరి కృష్ణ, దామోదర్, లలిత, రజిత, ఆసియా, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల శనివారం షాప్, షాపింగ్ మాల్స్ వర్కర్స్ యూనియన్, ఎఐటియుసి హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో హనుమకొండ చౌరస్తాలో ఆర్ జీవన్ లాల్ కాంప్లెక్స్ లో సురవరం సుధాకర్ రెడ్డి మృతికి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఎఐటీయూసీ హనుమకొండ జిల్లా సమితి అధ్యక్షులు వేల్పుల సారంగపాణి యాదవ్ మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి చిన్ననాటి నుంచే వామపక్ష ఉద్యమాల పట్ల ఆకర్షితులై, విద్యార్థి దశ నుంచే సిపిఐలో చురుకుగా పనిచేశారని, ఆయన పార్లమెంట్ సభ్యునిగా పనిచేసినప్పుడు కార్మిక వర్గాల సమస్యలను బలంగా లేవనెత్తి, శ్రామిక హక్కుల కోసం గళమెత్తారని అన్నారు. ఈ సంతాప సభలో కార్యకర్తలు సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన చూపిన మార్గంలో తాము కదిలి పోరాటం కొనసాగిస్తామని ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో షాప్, షాపింగ్ మాల్స్ వర్కర్స్ యూనియన్ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల వీరేశం పటేల్,సహాయ కార్యదర్శి గట్టికొప్పుల శివ, గజివెల్లి సతీష్ కుమార్, పొడి శెట్టి సుఖేందర్, దాసరి రవికుమార్, అడప గణపతి, ఆవుల కవిత, కట్కూరి ఉమా, గందేరాజు, నాగరాజు, తదితర కార్మికులు పాల్గొన్నారు.

## పుట్టిన పిల్లలకు వ్యాక్సినేషన్ తప్పనిసరి



**ప్రజాపక్షం/నల్లబెల్లి :** పుట్టిన పిల్లలకు వ్యాక్సినేషన్ తప్పనిసరి అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ అన్నారు. వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు ఆదేశాలతో డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మేడపల్లిలోని ఆరోగ్య ఉప కేంద్రాలు మేడపెల్లి, రాంపూర్, లక్ష్మి పురం తండాలలో నిర్వహిస్తున్న ఇమినైజేషన్ సెషన్స్, పర్యవేక్షించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్ మాట్లాడుతూ పుట్టిన ప్రతి పిల్లవానికి వ్యాక్సినేషన్ తప్పక వేయించాలని సూచించారు. వ్యాక్సినేషన్ వేయడంతో క్షయ, పోలియో, కామెర్లు, కంట సర్పి, కోరింత దగ్గు, ధనుర్వాతము, మెదడువాపు, న్యుమోనియా ,మీజిల్స్, రూబెల్లా, జ్వరం, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు, తీవ్ర నీళ్ల విరోచనాలు, కడుపునొప్పి, అందత్వ నివారణ లాంటి వ్యాధులు రాకుండా ఉంటాయన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 16 సంవత్సరాల వయసు వచ్చువరకు, వయసుకు తగ్గట్టుగా వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించి బిడ్డలకు ఎలాంటి వ్యాధులకు గురి కాకుండా చేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విద్యా బోధకురాలు వసంత ,ఆరోగ్య పర్యవేక్షకులు అజ్మీర రాజు, ఆరోగ్య కార్యకర్తలు సరిత, రేణుక, అంగన్‌వాడీ కార్యకర్తలు పద్మ, సరోజ ఆశ కార్యకర్తలు రజిత, శారద, పాల్గొన్నారు.

# జాతీయ విప్లవోద్యమ నేత, మార్క్సిస్టు మేధావి సురవరం



## సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్

**ప్రజాపక్షం/నర్సంపేట :** జాతీయ విప్లవోద్యమ నేత, మార్క్సిస్టు మేధావి, సిపిఐ సీనియర్ నాయకులు, సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం వామ పక్ష ఉద్యమానికి, పార్టీకి తీరని లోటని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో సురవరం సుధాకర్ రెడ్డి మృతికి సంతాపంగా వారి చిత్రపటానికి సిపిఐ నాయకులు, కార్య కర్తలు ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి గోవర్ధన్ మియాపురం, సిపిఐ మండల కార్యదర్శి అయిత యాకుబ్, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు పాలక కవిత , సిపిఐ కాలనీ శాఖ కార్యదర్శి పిట్టల సతీష్, పవన్ కుండే రాజు, గౌరబోయిన అశోక్ తదితరులు పాల్గొన్నారు.



### అస్తమించిన ఎర్ర సూర్యుడు

**ప్రజాపక్షం/వరంగల్ :** అస్తమించిన ఎర్ర సూర్యుడు సురవరం సుధాకర్ రెడ్డి మృతి భారతదేశానికి తీరని లోటని సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాష్ మియా అన్నారు. సిపిఐ జిల్లా కార్యాలయం తమ్మెర భవన్ శివనగర్ లో సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు మేకల రవి, ఖిలా వరంగల్ మండల కార్యదర్శి దండు లక్ష్మ ణ్, వరంగల్ మండల కార్యదర్శి గుండె భద్రి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్, డిహెచ్‌పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘీ ఎలేందర్, ఏఐఎస్ఎఫ్ ల్యాదర్ల శరత్, బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కపెల్లి రమేష్, బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి, జిల్లా కౌన్సిల్ సభ్యులు బెజ్జంకి ఏకాంబ్ర చారి, సుంకరి భవాని, దస్రు, సువర్ణ, నాయకులు యాకుబ్, ఉప్పుల రవి, రాజేందర్, వెంకటాద్రి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



### సురవరంకు ఘన నివాళి

**ప్రజాపక్షం/జనగామ :** సిపిఐ అగ్రనాయకులు, జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డికి జనగామ జిల్లా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళ్లు అర్పించారు. కమ్యూనిస్టు యోధుడు సురవరం సుధాకర్‌రెడ్డి చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా శనివారం జిల్లా పార్టీ ఆధ్వర్యంలో ఆది సాయన్న, ఆకుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జనగామలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి చొప్పరి సోమయ్య, నాయకలు మోటే శ్రీశైలం, చామకూర యాకూబ్, బానాల వెంకన్న, సూదరి వెంకటాద్రి, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



### కామ్రేడ్ మరణం బలహీన వర్గాలకు తీరని లోటు

**ప్రజాపక్షం/ములుగు :** కామ్రేడ్ సురవరం సుధాకర్‌రెడ్డి మరణం పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు తీరని లోటని సిపిఐ, సిపిఎం, ఎంఆర్‌పిఎస్, బిసి హక్కుల సాధన సమితి నాయకులు అన్నారు. సిపిఐ రాష్ట్ర మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి లెజెండ్ కామ్రేడ్ సురవరం సుధాకర్‌రెడ్డికి ములుగు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రత్నం రాజేందర్, ఎంఆర్‌పిఎస్ నాయకులు మరాఠి రవీందర్, కోతి కార్తీక్, బిసి హక్కుల సాధన సమితి నాయకులు, సిపిఐ జిల్లా సమితి నాయకులు ముత్యాల రాజు, ఇంజం కొమురయ్య, బండి నర్సయ్య, జక్కుల అయిలయ్య, మాతంగి శ్యాంసుందర్, రత్నం దామోదర్, బిసి హక్కుల సాధన సమితి నాయకులు ముత్యాల రాజు, చెన్న వీరస్వామి పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సంతాపం

**ప్రజాపక్షం/చేర్యాల :** భారత కమ్యూనిస్టు పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి లోకసభ మాజీ సభ్యులు సురవరం సుధాకర్‌రెడ్డి మృతి పట్ల ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు బంధుమిత్రులకు సిపిఐ శ్రేణులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నార న్నారు.

### సుధాకర్‌రెడ్డి మృతి తీరని లోటు

**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) అగ్ర నాయకులు, మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతి పేద ప్రజలకు తీరనిలోటు అని, ఆయన మరణానికి తీవ్ర సంతాపం తెలుపుతున్నట్లు ఉమ్మడి మద్దూరు మండల తాజామాజీ జడ్పిటీసి గిరి కొండల్ రెడ్డి, జనగామ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చెట్కూరి కమలాకర్ యాదవ్‌లు తెలిపారు. అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందిన కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి పార్థివదేహానికి కేర్ హాస్పిటల్‌లో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డితో కలసి గిరి కొండల్‌రెడ్డి, చెట్కూరి కమలాకర్ యాదవ్‌లు నివాళులు అర్పించారు.

### కామ్రేడ్ సురవరం మృతి సిపిఐకి తీరనిలోటు

**ప్రజాపక్షం/చేర్యాల :** భారత కమ్యూనిస్టు పార్టీ అగ్ర నాయకులు కామ్రేడ్ సురవరం సుధాకర్‌రెడ్డి మృతి తెలంగాణ రాష్ట్రానికి, సిపిఐ పార్టీకి తీరని లోటని ఆ పార్టీ సిద్ధిపేట జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ అన్నారు. కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతిపట్ల పట్టణంలోని



అంగడి బజారులో సిపిఐ ఆధ్వర్యంలో శనివారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, జంగిలి యాదగిరి, కత్తుల భాస్కర్‌రెడ్డి, వలబోజు నరసింహ చారి, పొన్నబోయిన మమత, గుడెపు సుదర్శన్, నిర్మల పర్శరాములు, నర్సిరెడ్డి, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

### దేశం గర్వించదగ్గ వ్యక్తి సురవరం

**ప్రజాపక్షం/సంగారెడ్డి :** సిపిఐ అగ్రనాయకులు, మాజీ పార్లమెంటేరియన్ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతి సిపిఐ పార్టీకి తీరని లోటని సిపిఐ రాష్ట్ర నాయకులు వీర్ల ప్రకాష్‌రావు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. సురవరంకు సంతాపం తెలిపిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి, సయ్యద్ జలాలుద్దీన్, నాయకులు రెహ్మాన్, తాజుద్దీన్, షఫి, లక్ష్మి రాజ్యం జిల్లా మండ ల నాయకులు ఉన్నారు.



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి అకాల మరణం సిపిఐ, వామపక్ష ఉద్యమాలకు తీరని లోటని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గురిజెపల్లి సుధాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సోతుకు ప్రవీణ్ కుమార్ కొనియాడారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రావి నారాయణరెడ్డి భవన్‌లో సురవరం మృతికి సంతాపంగా సిపిఐ నాయకులు సురవరం చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా విప్లవ జోహార్లు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కమిటీ నాయకులు క్యాథరాజ్ సతీష్, మాతంగి రామచందర్, నేరెళ్ల జోసెఫ్, వేముల శ్రీకాంత్, నూకల చంద్రమౌళి, జి.శ్రీనివాస్, నాయకులు గోలి లావణ్య, స్థానిక నాయకులు పాల్గొన్నారు.